వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 15 ఆగస్టు 2022

తెల్లదొరలపై ఎదురొడ్డి పోరాడిన స్వాతంత్ర్య సమరయోదుడు ఎర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి

రాయచోటి, ఆగస్టు 14 ప్రభాతవార్త :

"ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ - హర్ ఘర్ తిరంగా" ఉత్సవాల సందర్భంగా... జిల్లా లోని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుల జీవిత గాథ లిబ్రిటిష్ పాలకుల అణచివేత, అకృత్యాలకు ఎదురొడ్డి ధైర్యసాహసాలు ప్రదర్శించి దేశభక్తి స్ఫూర్తినిచ్చిన ఉమ్మడి జిల్లా మేలు రత్నం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు ఎర్రపు రెడ్డి ఆదినారాయణ రెడ్డి. వీరి జీవితం ఎన్నో చారిత్రక సంఘటనల సమాహారం. స్వాతంత్ర పోరాట సమయంలో అనేక కీలక ఘట్టాలలో వీరు పోషించిన పాత్ర ప్రదర్శించిన సాహసం, త్యాగాలు చిరస్మరణీయం. వీరి స్వగ్రామం సుండుపల్లి రెడ్డివారిపల్లెలో 1915లో అక్టోబర్ నెలలో జన్మించారు. తండ్రి నాగిరెడ్డి, తల్లి రామలక్ష్మమ్మలు. జీవిత భాగ స్వామి వై.బసమ్మ... పిల్లలు 4 కుమారులు మరియు 3 కుమార్తెలు. సామాజిక స్థానంతో అలరాలే కుటుంబం వీరిది. ఉమ్మడి జిల్లా.. ప్రస్తుత అన్నమయ్య జిల్లాలోని టి సుండుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం మొదలు పెట్టిన వీరు, నందలూరులో ఉన్నత పాఠశాల విద్యను, ఇంటర్మీడియట్ మదనపల్లిలో, మద్రాసులోని విశ్వవిద్యాలయంలో డిగ్రీ పట్టా పొందారు. గాంధేయ మార్గంలో స్వాతంత్ర్యం సాధన కొరకు పోరాటం సాధించే దేశభక్తి మార్గాన్ని వీరు ఎన్నుకున్నారు. ఉద్యమాలు, సత్యాగ్రహాలు, పోరాటాలు, అజ్ఞాతవాసం, కారాగారవాసం, లాఠీ దెబ్బలు, ఉపవాసాలు, ఉపన్యాసాలు వీరి జీవితంలో భాగంగా మారాయి. సుభాష్ చంద్ర బోస్, మార్గరెట్ కజిన్, మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ అనేకమంది నాయకుల స్ఫూర్తితో వీరు కలిసిమెలిసి పోరాటం సాగించారు. నీలం సంజీవరెడ్డితో ప్రారంభమైన పరిచయాల పరంపరలు ఎందరెందరో జాతీయ, అంతర్జాతీయ స్థాయి నాయకులతో కలిసిమెలిసి దేశం కోసం పోరాటం చేశారు. ఉద్యమంలో విజయవాడ నుంచి రహస్య సర్కులర్ పంపించి జిల్లా వ్యాప్తంగా పంచగలిగిన మొదటి కార్యకర్త. ఆచార్య ఎన్జీరంగా, టంగుటూరి ప్రకాశం, తిమ్మారెడ్డి, సర్దార్ గౌతు లచ్చన్నల సన్నిహిత పరిచయంతో ఉమ్మడి జిల్లా కడపలో ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారు. స్వాతంత్రానంతరం వీరు అనేక పదవులను అలంకరించారు. శాసనమండలి, పార్లమెంటులో సైతం తమ వాణిని వినిపించారు. ఐక్యరాజ్యసమితిలో భారత దేశ ప్రతినిధి బృంద సభ్యునిగా పాల్గొన్నారు. అలాగే ఆయన చివర వరకు దేశం గురించి పరితపించారు. 1949లో జయప్రకాష్ నారాయణను కడపకు ఆహ్వానించి సోషలిస్టు భావాలకు బలం చేకూర్చిన ఆలోచనపరుడు. అలాగే రాష్ట్రపతి పదవికి ఇందిరాగాంధీ బలపరిచిన వారికి మన రాష్ట్రం నుంచి మద్దతు సాధించిన క్రియాశీలి. జిల్లాలో 1940 - 41 వరకు వ్యక్తిగత సత్యాగ్రహ ఉద్యమాన్ని నిర్వహించి రూ.500/- జరిమానా మరియు మూడు నెలలు వేలూరు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించాడు. తరువాత అతను అరెస్టు చేయబడి 1942 నుండి 1944 వరకు వేలూరు మరియు తంజావూరు జైళ్లలో నిర్బంధించబడ్డాడు. 1942 నాటి ప్రసిద్ధ ఆంధ్రా పిసిసి సర్క్యులర్ ప్రకారం క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో బ్రిటిష్ వారితో ఏ విధంగానైనా సంఘటితమై పోరాడాలని జిల్లావ్యాప్తంగా ప్రజలకు ఆయన ఉద్బోధించారు. క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో... డిసెంబర్ 1942లో అరెస్టు చేసి నిర్బంధించబడటానికి ముందు అతను భూగర్భంలో పనిచేశాడు. డిసెంబర్ 1944 వరకు వెల్లూరు మరియు తంజావూరు జైళ్లలో ఉన్నారు. అతను రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడు, భారత జాతీయ కాంగ్రెస్ సభ్యునిగా భారతదేశ పార్లమెంటు ఎగువ సభ అయిన రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. రాయచోటి నుండి మునుపటి మద్రాసు శాసనసభ, ఆంధ్రప్రదేశ్ శాసనసభ యొక్క శాసనసభ సభ్యుడు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ద్వారా ఎమ్మెల్సీగా కూడా ఎన్నికయ్యారు. ఆదినారాయణరెడ్డి డిసిసి అధ్యక్షునిగా కూడా పనిచేశారు. మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటులో ఆయన ప్రధాన పాత్ర పోషించారు . కడప 'ఆజాద్ హింద్'లో తెలుగు వార పత్రికకు సంపాదకులుగా ఉన్నారు. 1940-49 వరకు కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశాడు. 1952లో కరువు సమయంలో ప్రజల కష్టాలను వివరించడానికి, సహాయక కార్యక్రమాలు జరిగేలా చూడడానికి రాయచోటికి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సి. రాజగోపాలాచారిలను ఆహ్వానించారు. అప్పటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి , ఇందిరా గాంధీ మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్‌లతో సహా భారత జాతీయ కాంగ్రెస్ నాయకులతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్నాడు.

జాతీయ జెండా ఎగుర వేసిన పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి నాయకులు

కడప వైద్య విభాగం, ఆగస్టు 14, ప్రభాతవార్త:

చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఆదివారం జాతీయ జెండాను కడప టీడీపీ ఇన్‌చార్జి అమీర్‌బడాబు ఇంటి వద్ద తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, అమీర్ బాబు జెండా ఎగురవేశారు. రాష్ట్ర నాయకులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, సానపురెడ్డి శివకొండారెడ్డి, వికాష్ హరి, జయకుమార్, విశ్వనాథ్‌రెడ్డి, మాసాపేట శివ కొండ సుబ్బయ్య, కొమ్మలపాటి సురేష్, బర్కత్, మల్లికార్జున, వెంకటేష్ యాదవ్, రవిశంకర్‌రెడ్డి, జిలానీబాషా, ప్రేమ్‌కుమార్, మహిళా నాయకులు సునీత, పార్వతి, మీనాక్షి మైనార్టీ నాయకులు నాసర్ అలీ, అబ్దుల్ రాయల్ కరీముల్లా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంతులతో మిలమిల మెరుస్తున్న కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం

రాయచోటి, ఆగస్టు 14ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా జిల్లా కేంద్రమైన రాయచోటిలో కలెక్టరరేట్, ఎస్పీ కార్యాలయం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్ కాంతులతోమిలమిల మెరుస్నున్నాయి. నూతన జిలా ఏర్పడిన తర్వాత 75 సంవత్సరాలు పూర్తైయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధిలు, అధికారులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధికార యంత్రాంగం పిలునిచ్చారు.

నేడు కడప కేంద్ర కారాగారం ఖైదీల విడుదల

వార్త IIవ పేజీలో

మా తుఫే సలాం...

వందేమాతరం... వందేమాతరం...

ఎత్తు ఎత్తర జెండా... ముప్పన్నెల జెండా...

రాజంపేట అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

తెల్లదొరల బానిస సంకెళ్ల నుండి విముక్తి లభించిన రోజు స్వతంత్ర భారతావని ఆవిష్కరణ రోజు. నిన్నటి తరం భారతీయని బాధ్యతగా ఇచ్చింది. నేటితరం భారతీయని బలంగా మార్చుకొంది. ఎందరో త్యాగధనుల పోరాటం. మరెందరో పోరాట యోధుల ప్రాణత్యాగం. అహింస అనే ఆయుధంతో స్వాతంత్ర్యాన్ని మనకు అమృతఫలంగా ఇచ్చిన రోజు ఇది. అందుకే ఆజాదికా అమృత్ దినోత్సవాలను జరుపుకొంటున్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి నేటికి 75 సంవత్సరాలు. అందుకే స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు జరుపుకొంటున్నాం. ఇంటింటా త్రివర్ణ పతాకం ఎగురవేస్తున్నాం. స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని అందరిలో నింపుతున్నాం. పండ్రాగస్టు అంటే జాతీయభావం గుర్తు రావాలి. స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని మరవకూడదు. అందుకు ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించడం విస్మరించకూడదు. ప్రాణాలను లెక్కచేయకుండా దేశ సరిహద్దుల్లో నిరంతరం భారతావనిని కాపలా కాస్తున్న సైనికుల త్యాగాలు, అమరవీరుల సాహసాలు స్మరించాలి. స్వాతంత్ర్య సంగ్రామంలో కడప గడప నుంచి పోరాటాలు చేసిన కోటిరెడ్డి, ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి లాంటి ఎందరో సమరయోధులను స్మరించుకోవడం మన బాధ్యత. అదే సమయంలో దేశం కోసం అంటే జన్మభూమికి మనమేం చేస్తున్నాం, దేశం మనకేమిచ్చింది. మనం దేశానికి ఏమిస్తున్నాం ఆత్మసాక్షిని ప్రశ్నించుకోవాలి. దేశానికంటే సమాజానికి స్వాతంత్ర్య ఫలాలు అనుభ విస్తున్న మనం ఆ ఫలాలు ఎంతమంది త్యాగాల ఫలితమో మరవగూడదు. అవినీతిని అంతమొందించాలి. అవినీతి రహిత పాలనకు నడుం బిగించాలి. స్వాతంత్ర్య ఫలాలను అంటే ఎలాంటి సంక్షేమ ఫలాలైనా, ప్రభుత్వం అందచేసే సహాయ మైనా, పనులైనా పైసా ఖర్చు లేకుండా పొందుతున్నామా అని ప్రజలు గుర్తు తెచ్చుకోవాలి. ప్రాణాలు లెక్కచేయకుండా పోరాటాలు చేసి స్వాతంత్ర్యాన్ని అందిం చిన మహనీయులెక్కడ? ప్రజలు ఏ కార్యాలయం వెళ్లినా అవినీతి మా జన్మహక్కు అంటున్న అధికారులు తల దించుకోవాలి. భరతమాత ముద్దుబిడ్డలం అంటు న్నారే అంటే ప్రజలను దోచుకోవడమేనా? అందుకే స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడు కల వేళ ప్రభుత్వ యంత్రాంగంలో పాలకుల్లో మార్పు అవసరం. దేశం ఒకటే, జెండా ఒకటే, నీతి మనదే, జాతి మనదే అని భావించాలి. అప్పుడే ప్రజల అండ దండలు లభిస్తాయి. మాతు ఫే సలాం. వందేమాతరం అందాం అందరం...

అవార్డులు అందుకోనున్న పోలీసు అధికారులు

కడప క్రైం, ఆగస్టు 14, ప్రభాతవార్త

2021-22 ఉగాది వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అవవార్డులను 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అందుకోనున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని సోమవారం కడపలో పర్యటించి పోలీసు మైదానంలో వేడుకల్లో పాల్గొనే ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా అందుకోనున్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. 2021లో జిల్లా పోలీసుశాఖలో ఏఆర్ ఎస్సైగా పని చేస్తున్న లేబాకు రత్న సభాపతి ఉత్తమ సేవా పతాకాన్ని అందుకోనున్నారు. అదే ఏడాదిగాను సేవా పతకాలకు ఎంపికైన పోలీసు అధికారులు, సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి. ప్రొద్దుటూరు టుటౌన్ సీఐగా పనిచేసిన నరసింహారెడ్డి, కడప ఎస్సీ, ఎస్టీ సెల్ ఏఎస్ఐగా పని చేస్తున్న అబ్రహాం, స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాజేశ్వంరెడ్డి, ప్రొద్దుటూరు టుటౌన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జయచంద్ర, చిన్నచౌకులో కానిస్టేబుల్ శేఖర్, ఎర్రగుంట్ల పీఎస్‌లో మహిళా హెడ్ కానిస్టేబుల్ భగవాన మ్మ, కడప ఆర్మ్డ్ రిజర్వుడ్ హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య తమకు దక్కిన అవార్డులను ప్రశంసా పత్రాలను అందుకోనున్నారు. 2022 ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కడప డీఎస్పీగా పని చేస్తున్న వెంకట శివారెడ్డి ఉత్తమ సేవా పతకానికి ఎంపిక చేసింది. ఆయన ఈ అవార్డును సోమవారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇన్‌ఛార్జి మంత్రి చేతుల మీదుగా అందుకోనున్నారు. ఇంకా అదే సందర్భంలో జిల్లాలో సేవా పతకాలను ఆరుగురికి ప్రకటించారు.

నేడు కడప కేంద్ర కారాగారం ఖైదీల విడుదల

- 121 జీవో ద్వారా 31 మంది పురుషులు, ఇద్దరు మహిళలు
- 122 జీవో ద్వారా ముగ్గురు విడుదలకు రంగం సిద్ధం
- రికార్డుల ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు

కడప క్రైం, ఆగస్టు 14, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేంద్ర కారాగారాలు, జైళ్లలో జీవిత ఖైదు అనుభవిస్తున్న వారిని సత్ ప్రవర్తనతో 121 జీవో ద్వారా 175 మందిని, 122 జీవో ద్వారా 20 మందిని విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులను జారీ చేశారు. కడప కేంద్ర కారాగారం నుంచి 121 కింద 31 మంది, 122 కింద ముగ్గురు ఖైదీలు విడుదలవుతారు. కడప కేంద్ర కారాగారం నుంచి సత్ ప్రవర్తనతో విడుదల కానున్న జీవిత ఖైదీల వివరాలు ఇలా ఉన్నాయి. సుర శ్రీదర్‌రెడ్డి, షేక్ పీరూసాహెబ్, మంగళ సిద్దప్ప, కె.మూర్తి, పూజారి రెడ్డి భాస్కర్, మంగళపూరి వెంకటేష్, కె.తిమ్మారెడ్డి, సయ్యద్‌లు ఉన్నారు. కుమురుద్దీన్, దామోదరం, మురుగయ్య, చంద్రశేఖర్, చరణ్, కృష్ణాంజనేయ, దుగ్గన్న, కొండయ్య, నాగరాజు, అంకయ్య, శ్రీనివాసులు, మల్లికార్జున, సుందరి వెంకట సుబ్బయ్య, శ్రీరాములు, సుదా రత్నయ్య, సాంబయ్య, వృద్ధాప్య జీవిత ఖైదీలలో నారాయణస్వామింరెడ్డి, నారాయణ, జీవిత ఖైదీలు విడుదలకు అర్హత సాధించారు. ఇద్దరు మహిళా ఖైదీలతో కలిపి మొత్తం 33 మంది ఖైదీలు విడుదల కానున్నారు. కాగా 33 మంది విడఉదల ప్రక్రియలో రికార్డులు కేసుల పెండింగ్‌ను పరిశీలించి పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకుంటారు. కడపలోని ప్రత్యేక మహిళా కారాగారం నుంచి వర్తికుంట్ల స్వప్న, కళావతిలు ఉన్నారు. 122 జీవో కింద హత్య, ఇతర కేసుల్లో శిక్ష పడిన వారిలో రాష్ట్రంలో ముగ్గురిని విడుదల చేయనున్నారు. ఈ విడుదల వివరాలను జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్, కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ప్రకాష్ తెలిపారు.

చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట

చిన్నమండెం, ఆగస్టు 14ప్రభాతవార్త:

మండలంలోని పడమాటికోన గ్రామం తవటపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో నేటి నుండి 17వ తేదీ వరకు బొడిచర్ల రామ్మూర్తి స్వామి, తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరిదేవి, ధ్వజస్ంభం ప్రతిష్ట జరగనున్నట్లు నిర్వాకులు తెలిపారు. ఈ ప్రతిష్ట వేద విద్యా దురందురులు, ప్రాజ్ఞులచే నిర్వహించబడునని తెలిపారు. అలాగే మూడు రోజుల పటు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ప్రజలు తొగట వీర క్షత్రియలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగురవేద్దాం

బద్వేలు రూరల్, ఆగస్టు 14

ప్రభాతవార్త

ప్రతి ఇంటా మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి విజయవంతం చేద్దామనే నినాదంతో స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ నగర్ సచివాలయం నందు 16వ వారు, 17వ వారులో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి త్రివర్ణ పతాకాలను అందజేయడం జరిగింది. ఎగురవేద్దాం.. ఎగురవేద్దాం.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేద్దాం, దేశం అంటూ మట్టి కాదు.. దేశం అంటే మనుషులోయ్ అంటూ ఆలపించిన గురజాడ గీతాన్ని బిగ్గరగా ఆలపిస్తూ ఎగరవేద్దాం, ఎగురవేద్దాం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేద్దాం, వందేళ్ల సంబరాలు అంబరాన్నంటేలా త్రివర్ణ పతాక వందనం చేద్దాం, జనగణమన గీతాన్ని ఆలపిద్దాం, అన్నిటి కన్నా దేశ భక్తి మిన్న, స్వాతంత్ర్య సమరయోధులను మరువకుండా స్మరించుకుందామంటూ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు, శానిటేషన్ సిబ్బంది, మహిళా పోలీసు సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

బద్వేలు రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, నాగేంద్ర బాబు అన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్ నందు ప్రజా సంఘాల ఐక్య సమావేశం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి సీఐటియు జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, నాగేంద్ర బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం దేశంలో ఉన్నటువంటి అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులందరూ పెద్ద ఎత్తున పోరాటం చేసి బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం అనేక త్యాగాలు చేసి సాధించుకున్న 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఒక పండుగగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. బిటీష్ పాలకుల కాలం నాటి నుండి ఉన్న 44 రకాల కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించిన నాడే ఈ స్వాతంత్ర్య దినోత్సవానికి అర్థం ఉంటుందని, 75వ స్వాతంత్ర్య దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా దేశ ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వం ఆ విధమైన ప్రకటన చేసి ఒక దిక్సూచిలా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఆవాజ్ పట్టణ అధ్యక్షులు ఎస్.మస్తాన్, సీఐటియు సీనియర్ నాయకులు ఎస్.ఖాదర్ హుస్సేన్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు పి.నాగరాజు, పిచ్చిగుంట్ల సంఘం పట్టణ నాయకులు ఐ.వెంకటరామయ్య, ప్రజా నాట్య మండలి పట్టణ నాయకులు పి.నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల విగ్రహాల దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ

ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సారాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పట్టణంలోని జాతీయ నాయకుల విగ్రహాలకు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ టంగుటూరు వెంకట మారుతి ప్రసాదు, ఎపిసిపిఎస్ఈఏ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీయపురెడ్డి వెంకట జనార్దన రెడ్డి,పట్టణ ప్రముఖ వైద్యులు వరుణ్ కుమార్ రెడ్డి, ఎస్ఎల్టియే రాష్ట్ర అధ్యక్షుడు అంకాల కొండయ్య, విశ్రాంత పిడి కోటా ఒబుల రెడ్డి, పిడి లు నరసింహా రెడ్డి,కూరపాటి శ్రీనివాసుల రెడ్డి,విఆర్వో మస్తాన్ వలీ,డాక్టర్ వేమ నారాయణ రెడ్డి లు పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మారుతి ప్రసాదు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు జాతిపిత గా జాతి చేత కొనియాడబడి స్వాతంత్ర్యం లభించడానికి చేసిన త్యాగాల ఫలితమే నేటి ఈ స్వేచ్ఛా వాయువులు అని కొనియాడారు. ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు గారు స్వాతంత్ర్య పోరాటంలో జాతిపిత చేత శెభాష్ అని మన్ననలు పొందారని,ఆయన బలిదానం వలనే మనకు ప్రత్యేక రాష్ట్రం ప్రాప్తించింది అని పేర్కొన్నారు. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి వారు ఎంచుకున్న విప్లవ ఫందా ను దేశం పారిశ్రామిక కరణ లో చూపిస్తే దేశం ప్రపంచంలో అగ్రగామిగా విలసిల్లుతూ వుంటుంది అని పేర్కొన్నారు. .

జాతీయ జెండాతో కిరణ్ ఇఎం స్కూల్ విద్యార్థుల ర్యాలీ

బద్వేలు అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవం మరియు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ జెండాతో కిరణ్ ఇఎం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ రేఖ, ప్రిన్సిపాల్ బిందు, అడ్మినిస్ట్రేషన్ సాయి చైతన్య, శివ కుమార్, ఝాన్సీల ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ రేఖ మాట్లాడుతూ ఈ ర్యాలీలో జాతీయ జెండాతో పాటు, జాతీయ నాయకుల వేషధారణలలో విద్యార్థులు ప్రజలకు అభివాదం తెలిపారన్నారు. మహనీయుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, స్వాతంత్ర్యం సాధించినందుకు మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా అబ్దుల్ కలాం, ఆజాద్ భగత్ సింగ్, నేతాజీ, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్ళాలన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కావున విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ నివాసాల వద్ద మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని, జాతీయ భావం మది నిండా ఉండాలని వారు పేర్కొన్నారు.

పేద ఆర్యవైశ్యులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

- ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా చింతకుంట ధనలక్ష్మీ ప్రమాణ స్వీకారం

బద్వేలు అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :

ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా చింతకుంట ధనలక్ష్మీ ఆదివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిశాల యందు స్టేట్ మహిళా మండలి ఉపాధ్యక్షు రాలు కొండపల్లి దేవి మరియు పలువురు ఆర్యవైశ్య మహిళలతో పాటు ఆర్య వైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజు, గౌరవాధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో చింతకుంట ధనలక్ష్మీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షు రాలు కొండపల్లి దేవి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్య వైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, గౌరవాధ్యక్షులు పి.వి. ఎన్.ప్రసాద్, సెక్రటరి కొలిశెట్టి నాగరాజా, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా కొండపల్లి దేవి అనేక సంవత్సరాలుగా పనిచేసి అమ్మవారిశాలలో అమ్మవారికి వెండి సామాగ్రి దాతల సహకారంతో ఏర్పాటుచేసి అందరూ ఆర్యవైశ్య మహిళలతో కలిసి మెలిసి ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు వారి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం మహిళా మండలి అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన చింతకుంట ధనలక్ష్మీ మాట్లాడుతూ తన పై నమ్మకంతో, విశ్వాసంతో తనను ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం సంతోషకరం అన్నారు. అనంతరం చింతకుంట ధనలక్ష్మీ మరియు కృష్ణమూర్తి దంపతులకు పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్‌బాబు, వైభవ్‌ప్రసాద్, రిటైర్డ్ ఆర్టీసి కండక్టర్ వల్లంకొండు సత్యనారాయణ, తుమ్మలపెంట సురేష్ బాబు, జయప్రదా దేవి, ముచ్చర్ల సుధాకర్ రావు, సుజాత, శిరీష, దేవతి లలిత, పబ్బతి శ్రీదేవి, నాగలక్ష్మి, తులసి దేవి, జూటూరు కళ్యాణి, మెంటా లక్ష్మీనారాయణమ్మ, రాచపూడి సుజన, వల్లంకొండు ధనలక్ష్మీ, బెస్తవేముల శిరీష, కొండపల్లి లక్ష్మీకాంతమ్మ, బచ్చు పార్వతి, గంగిశెట్టి ధనలక్ష్మీ, వనిత క్లబ్ అధ్యక్షురాలు రాధిక, వాసవీ క్లబ్ అధ్యక్షులు మురళీ, చింతకుంట చెన్నకృష్ణ, బి.మఠం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పి.వి.ఎన్.ప్రసాద్ సేవలు అభినందనీయం

- మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ ప్రసాద్

బద్వేలు అర్బన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :

న్యాయవాద వృత్తిలో 40 సంవత్సరాలుగా బద్వేలు ప్రజలకు సేవలందించిన పి.వి.ఎన్. ప్రసాద్ సేవలు అభినందనీయం అని మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కనమర్లపూటి ప్రసాద్ అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ కనమర్లపూటి ప్రసాద్ కుటుంబ సభ్యులు, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా ప్రమణ స్వీకారం చేసిన చింతకుంట ధనలక్ష్మీ ఇరువురినీ శాలువా, పూలమాలల తో ఘనంగా సత్కరించారు. అనంతరం కనమర్లపూటి ప్రసాద్ మాట్లాడుతూ పి.వి.ఎన్.ప్రసాద్ న్యాయవాద వృత్తిలోనే కాకుండా అనేక సంఘాలలో ఉంటూ పేద ఆర్యవైశ్యులకు చేయూతనిస్తూ వారు చేసిన సేవలు సంతోషకరం అన్నారు. నూతనంగా అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన చింతకుంట ధనలక్ష్మీ ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించి పేద ఆర్యవైశ్యులకు చేయూతనిచ్చే విధంగా కృషి చేయాలని వారికి అభినందనలు తెలియజేశారు.

న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్‌ను సత్కరించిన మున్సిపల్ వైస్ ఛైర్మెన్: పి.విఎన్.ప్రసాద్ న్యాయవాద వృత్తిలో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావుతో పాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

5వరోజు కొనసాగిన రిలేనిరాహారదీక్షలు

దీక్షచేస్తు స్వల్ప ఆస్వస్థతకు గురైన పాత్రికేయుడు

వైద్య సేవలు అందించిన 108 సిబ్బంది

ఒంటిమిట్టఆగస్టు14ప్రభాతవార్త

మండలంలో పలు పత్రికలోపని చేస్తున్న పాత్రికేయులుతమకు ఇంటి స్థలాలు ఇవ్వలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఐదవరోజుకు చేరాయి. బుధవారం నుంచి పాత్రి కేయులు దీక్షలు చేస్తున్నారు. దీక్షలు ఐదవ రోజుకు చేరుకున్న ఆదికారులు నుంచి మాత్రం స్పందన కనపించడంలేదు. మంగళవారం నుంచి దీక్షలను ఉధృతం చేయనున్నట్లు పాత్రికే యులు తెలిపారు. మంగళవారం నుంచి వివిధ రకాలుగా తమ నిరసనను తెలియజేయనున్నట్లు తెలిపారు. ఆప్పటికి ఆదికారులు స్పందించకుంటే ఆమరణ నిరాహారదీక్షలకు సిద్ధంగా వున్నమని పాత్రికేయులు తెలిపారు. ఆదివారం దీక్ష చేస్తున్న పాత్రి కేయుడు ఆదినారాయణ స్వల్ప ఆస్వస్థకు గురైనారు. ఉదయ ంనుంచి ఏలాంటి ఆహారం తీసుకోవపోడంతో గ్యాస్ ట్రబుల్ వలన ఆరోగ్య సమస్య ఏర్పడింది. దీంతో 108 సిబ్బంది బాలాజీ వచ్చి పరీక్షించి ఇజెంక్షన్ ఇవ్వడంతో కోలుకున్నాడు.

కొత్తపేటలో గడప గడపకు

పుల్లంపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం కొత్తపేట గ్రామంలో రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు అనంతయ్యగారిపల్లె కుమార్‌రెడ్డి, పుల్లంపేట మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, రైల్వేకోడూరుకు చెందిన వర్మ, దళవాయిపల్లె మల్లికార్జునరెడ్డి, బికె మణి, మడగలం శ్రీనివాసులు, తిప్పాయపల్లెకు చెందిన రామనాథం, కొత్తపేట సర్పంచ్ మణి కంఠ, కొత్తపేట వెంకటేశ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తపేట గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అన్న వివరాలను ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రజల్లో వివిధ పథకాలను ప్రవేశపెట్టి ప్రతిఒక్కరికి లబ్ది చేకూరే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పిస్తున్నారన్నారు. ఎంపిపి బాబుల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రతిఒక్క పేదవారికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా తగు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డితో పాటు ఎంపిడిఒ ప్రకాశం, వ్యవసాయాధికారి కృష్ణ చైతన్య, ఇంకా పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాదుడే బాదుడు

జమ్మలమడుగు, ఆగస్టు 14,

ప్రభాతవార్త

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు రామిరెడ్డిపల్లె గ్రామంలో ఆదివారం బాదుడే బాదుడు కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి నిర్వహించారు. ముందుగా గ్రామంలో రాములగుడిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ బాదుడు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాయల్ కిరణ్, నవనీష్‌రెడ్డి, సయ్యద్ అనిల్‌కుమార్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్, ప్రభాకర్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనాథ్, శంకర్, అన్నాడ్డి, సుబ్బరాయుడు, కుమార్, మల్లేష్, గోవిందు, సుధాకర్, రమణ, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

దేశ విభజన సమయంలో లక్షలాది మంది ప్రాణాలు అర్పించడం బాధాకరం

- ఎంపీ సీఎం రమేష్, బీజేపీ రాష్ట్రనేత విష్ణువర్ధన్‌రెడ్డి

కడప కార్పొరేషన్, ఆగస్టు 14,

ప్రభాతవార్త:

భానిసత్వం నుంచి విముక్తి పొంది భారతదేశ విభజన సమయంలో లక్షలాది మంది ఊచకోతకు గురయ్యా రని, వారందరి ఆత్మకు శాంతి చేకూరా లని నివాళులు అర్పిస్తున్నామని రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం కడప నగరంలోని అంబేద్కర్ కూడలి నుంచి కోటిరెడ్డి కూడలి వరకు కొవ్వొత్తులు, కాగడాలతో బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ అభ్యున్నతి కోసం ప్రాణాలర్పించిన సమర వీరులందరినీ స్మరించుకుంటున్నట్లు తెలిపారు. 1947 ఆగస్టు 14న అన్యా యంగా దేశాన్ని విభజించారని పేర్కొన్నారు. విభజన సమయంలో పది లక్షల మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని బాధను వ్యక్తం చేశారు. తరతరాలుగా పూర్వీ కుల నఉంచి వచ్చిన ఆస్తులను వదిలేసికట్టుబట్టలతో లక్షలాది మంది కాంది శీకులు దేశానికి తరలివచ్చారని గుర్తు చేశారు. దేశ చరిత్రలో అత్యంత విషాద కరమైన సంఘటన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎల్లా రెడ్డి, నాయకులు అంకాల్‌రెడ్డి, దుర్గా ప్రసాద్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, లక్ష్మీ నాథ్‌రెడ్డి, మునగా సతీష్, బొమ్మన సుబ్బరాయుడు, బొమ్మన విజయ్, రామ్ మాధవ్, ఇతర బీజేపి నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సామూహిక శష్టిపూర్తి మహోత్సవం..

కడప వైద్య విభాగం, ఆగస్టు 14,

ప్రభాతవార్త

ఆర్యవైశ్య సామూహిక వివాహ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అమ్మ వారిశాలలో శష్టిపూర్తి మహోత్సవం జరిగింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు పైబడిన 52 మంది వృద్ధ దంపతులకు శష్టి పూర్తి మహోత్సవం నిర్వహించారు. ఉదయం 5 గంటలకు శివునికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, గణపతి హోమం, రుద్రహోమం, నవగ్రహ హోమం, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి హోమం, మహా మృత్యుంజయ హోమం, ఆయుధ హోమం, సుదర్శన హోమం తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం టౌన్ అధ్యక్షులు మునగా శ్రీనివాస్ కుమార్, సెక్రటరీ యాదాళ్ల వెంకట సుబ్బారావు, ఆర్యవైశ్య సామూహిక వివాహక సంస్థ అధ్యక్షులు విశ్వనాథం శ్రేష్టి, కార్యదర్శి చిన్న వెంకట సుబ్బయ్య శ్రేష్టి పాల్గొన్నారు.

వేడుకలకు ముస్తాబు

కడప కార్పొరేషన్, ఆగస్టు 14, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కడప నగరపాలక సంస్థ ముస్తాబైంది. కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆదేశాలతో కార్పొరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరిసరాలను శుభ్రం చేశారు. నగరపాలక సంస్థ దారికి ఇరువైపులా కట్టిన జాతీయ జెండాలు ఆకర్షణీయంగా నిలిచాయి.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక బోనాలు, ముక్కుబదులు చెల్లించారు. వచ్చిన భక్తులకు ఆలయ ఈవో రవీంద్ర రాజు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. అనంతరం చెల్లి వంశీయులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సురేంద్ర, గంగన్న, ఆలయ సిబ్బంది నారాయణ, నాగేశ్వరమ్మ, మార్కండేయ, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

5 రూపాయలకే వైద్యసౌకర్యం అద్భుతం

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో ఆర్ఎస్ రోడ్డులో డాక్టర్ రియాజుద్దీన్ సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో 5 రూపాయలకే వైద్య సౌకర్యం ఏర్పాటు చేయడం అత్యంత అద్భుతమని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం గోల్డెన్‌హార్ట్ ఆసుపత్రిని లాంచనంగా కడప వైద్యులు స్వరూపరాణి, ఆర్‌జివిరెడ్డి, డాక్టర్ నరేంద్రనాథ్‌రెడ్డిలు ప్రారంభంలో వీరు పాల్గొనడం అత్య

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

గాలివీడు, ఆగస్టు 14 ప్రభాతవార్త:

మండలంలోని గోరాన్ చెరువు పంచాయతీల కుమ్మర పల్లె సమీపం లో నూతనంగా ప్రతిష్టించిన ఆంజనేయ స్వామికి గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ నెల 11, 12, 13 తేదీలలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నుంచి 40 రోజులు ఆంజనేయస్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళ లో ప్రత్యేక పూజలను నిర్వహి స్తున్నారు 40 రోజులు వరకు గ్రామ ప్రజలు చేస్తారని పేర్కొన్నారు.

ఆజాదీకా అమృత్ మహోత్సవ వేడుకలు,

రాయచోటి, ఆగస్టు 14 ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం సన్ రైస్ స్కూల్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా సన్ రైస్ స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ దేశభక్తి జాతీయభావం పెంచేలా ఆజాది కా అమృత్ మహోత్సవం వేడుకలలో భాగంగా కొత్తపేట ,బోస్ నగర్ ,ఎన్‌జిఓ కాలనీ, సరస్వతి వీధుల గుండా జై బోలో భారత్ మాతాకీ జై వందేమాతరం, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ స్వాతంత్ర సమర యోధులను స్మరిస్తూ పతాక వందనాలతో భారీ ర్యాలీ నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ గారు తెలిపారు. అనంతరం డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తితో పాటు స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని మన దేశం అభివృద్ధి సాధించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కృషి విషయమని తెలిపారు.